# నీలి తెరలు!

రచన: కె. ఎస్. రాజేశ్వరీరాణి.

★

"సుధా!" ఆశ్చర్యంగా చూసింది సీత!

"అవును సీతా! మనఃపూర్వకంగా అంటున్నాను! నిన్నిప్పుడు ప్రేమిస్తున్నాను. నీకు పుట్టబోయే బిడ్డకు తండ్రిని నేను! నన్ను నమ్ము...ఆత్మహత్య, శిశుహత్య మునిలితల్లి తండ్రులను ఈ వయసులో క్షోభ పెడుతున్నావు...ఏడో తారీఖు మన పెండ్లి" సుధ సీత కన్నీళ్ళు తుడుస్తూ అన్నాడు.

సుధ చేతుల్ని కృతజ్ఞతాపూర్వకంగా పట్టుకున్న సీత "ఎంత విశాల హృదయం నీది బావా! నిన్ను కాదని పోయిన నాకు మంచి ప్రాయశ్చిత్తం జరిగింది. ఇంత జరిగినా నన్ను నీవు క్షమిస్తున్నావు అంటే నువు నిజంగా దైవానివి!"

"దైవం సంగతి అలావుంచు: కనీసపు మానవ ధర్మమిది! నన్ను ప్రేమిస్తానని ఇంకన్నా మాటివ్వు!"

సీత తల వంచుకొన్నది. "బావా! ఈ పిలుపుకు కూడా నేను అనర్హురాలిని. ఈ సీత గీత దాటింది అయినా నీ మనసులో నాకు ఇచ్చిన స్థానాన్ని నువు కించపరచలేదు...నిన్ను ప్రేమించకుండా ఎలా వుండను చెప్పు" అమ్మ మొహం చూడాలంటే సిగ్గేస్తోంది.

"ఫర్వాలేదు! తప్పు తెల్సుకొన్నావు చాలు. నాన్న ఎంతో సంతోషపడతాడు సీతా! నీవు గీత దాటావు! కానీ నీ గీత నా హృదయంతో పవిత్రంగా వుంది. అన్నట్లు టానిక్‌లు తెచ్చాను. సంతోషంగా వుంటే మంచి పాపాయి పుడతాడని సిస్టర్ చెప్పిందిగా! నువింక ఏ కలతలూ లేకుండా వుండాలి" సుధ గారాబంగా అన్నాడు.

"నువు నిజంగా దేవుడివి!" కాళ్ళద్దుకోబోయింది. కానీ సుధ దూరంగా జరిగి తప్పు అన్నట్లు సూచించాడు.

సీత సిగ్గుపడిపోయింది. లోనుండి వింటున్న సీత అమ్మ, నాన్నలు కళ్ళు తుడుచుకొన్నారు నిశ్శబ్దంగా.

* * *

ఆ రోజు తలంటుకొంది సీత. తన పొడుగుపాటి కురుల్ని ఆరపెట్టుకొంటూ బాల్కనీలో కూచుంది. గత స్మృతులు సీతని కలవరపెడుతూనే వున్నాయి! ఎంత దుర్మార్గుడు గోపీ! ప్రేమించానని, పెళ్ళాడుతానని మాటిచ్చాడు. కాలు జారిందానాడు గోపీ అందానికి, మగసిరికి!

"నాతోరా! మన పెండ్లి మీ బావ చెయ్యనీడు. వాడు నాకు విలన్‌లాగ పోగయ్యాడు. నేను I.A.S.కు సెలక్టయ్యాను. త్వరలో డిప్యూటి కలెక్టరుగా పోష్టు అవుతాను అన్నాడు ఒకరోజు.

కలెక్టర్‌తో దర్జాగా పెండ్లి అవవలసిన పరిస్థితుల్ని పోగొట్టుకొంటానేమో అని ఆరాటపడ్డది. సుధ అంటే గోపీకి సుతరామూ పట్టదు. ఎవరికి ఎవరు విలనులో తెలియదు కానీ ఒకరంటే ఒకరికి ఉప్పు నిప్పు! రిజిష్టర్ చేసుకొందాం అన్నాడు గోపి.

తానిటు సెలతప్పింది. ఈ పరిస్థితుల్లో ఏమీ చెయ్యలేకపోయింది తాను. అమ్మతో నయినా చెప్పలేకపోయింది. ఆ రోజు గోపీ తనచేత తాగించి కార్లో పిలుచుకొని వెళ్ళిపోయాడు. విజయవాడలో వున్నట్లు తెల్సుకొన్నది తాను. గోపీకి ఉద్యోగపు ఆర్డరు రాలేదింకా. అన్న వొదినలు మాత్రం వున్నారని వాళ్ళూ తానంటే పడిచావరని పెద్ద ఉద్యోగస్థుడిగా వెళ్ళి వాళ్ళ ముందర నిలబడాలని గోపీ చెపుతుండేవాడు. తన వంటిమీది నగలన్నీ అయింది. ఇహ డబ్బు ఎలా పుట్టించాలో తెలియలేదు. అప్పుడు తెలిసింది గోపీ చెప్పిన అబద్ధం. అసలు I.A.S. పరీక్షకే తాను వెళ్ళలేదని, తన్ను లాడ్జిలో పెట్టాడని, "నీకూ అందం వుంది! నాకూ వుంది. దాన్ని ఆధారంగా చేసుకొంటే బోలెడన్ని డబ్బులు" అన్నాడు. ఎంతమాట అన్నాడో ఈడ్చి కొట్టాలనిపించి కొట్టింది. గోపీ చెయ్యిచేసుకొన్నాడు. అంతే...ఆ రాత్రి ఆ లాడ్జి విడిచింది. ఎక్కడికి పోవాలో తెలియలేదు! అమ్మా నాన్నకు మొహం ఎలా చూపడమో? సుధకు ఈ విషయం తెలిస్తే బ్రతకనిస్తాడా? రైలు కిందపడి చావాలని నిశ్చయించుకొంది. కానీ దైవంలావచ్చి సుధ రక్షించి పిల్చుకొని వచ్చాడు. పైగా అభయమిచ్చాడు... తన్ను పెళ్ళాడుతానని! గోపీ బిడ్డలకు తాను తండ్రిగా వుంటానని...ఛీ...ఛీ... ఆ ద్రోహి బిడ్డ బరువు భరించరానిదిగా వుంది! ఓ భగవంతుడా! నన్నెందుకిలా చేసావు?" రైలు క్రింద పడిపోయివుంటే బాగుండేది, బావ తప్పు మన్నించడం

చాలా దుర్భరంగా వుంది. బావ ఉద్దేశ్యం ఏమిటి? ఎందుకు క్షమించాడు? ఎంగిలి తినడానికి చిన్నప్పటి నుంచి నిరాకరించిన బావ ఇప్పుడీ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటున్నాడు? అర్థం కాలేదు సీతకు.

* * *

"సీతా!" అరుచుకొంటూ వచ్చాడు సుధ.

"సీత సుధ వేపు చూడ్డానికి చాలా బాధపడ్డది.

"మగపిల్లవాడు అచ్చు నీ పోలికే! అదృష్టవంతుడు" సుధ సంతోషమంతా మొహంలో అవుపడుతోంది. పిల్లాణ్ణి చూడ్డానికయినా అసహ్యపడుతోంది సీత.

"అదృష్టవంతుడు! ఛీ...ఛీ...!" గొణుక్కొంది సీత!

"వాణ్ణి తిట్టకు! బిడ్డలు దైవస్వరూపులు. ఎంచక్కా ముద్దొస్తున్నాడు" అని సంబరపడిపోయాడు సుధ.

సీత కన్నీళ్ళు అప్పళించుకొన్నది. బారసాల చెయ్యాలని పట్టుపట్టాడు సుధ! వద్దంటే వద్దంది సీత. కానీ సుధ ఒప్పుకోలేదు. పిల్లాడికి 'కిరణ్' అని నామకరణం చేసాడు. వానికి పాలిస్తుంటే సీత వొళ్ళు వికారంతో జలదరించేది...వాణ్ని సుధ ముద్దు చేస్తుంటే సిగ్గుతో కుమిలిపోయేది. నన్నిట్లా ఎందుకు చిత్రవధ చేస్తున్నావు భగవాన్! అని కుమిలికుమిలి ఏడ్చేది! కిరణ్ మాత్రం హాయిగా సుధ చేతుల్లో పెరుగుతున్నాడు. ఆఫీసునుంచి రావడం వీడితో సరిపోతుంది సుధకు.

ఒకరోజు సీత అడిగింది. "బావా! నాకేం పొద్దు పోవడం లేదు. ఏదైనా ఉద్యోగం చెయ్యనా?"

"నీ ఇష్టం...వీడితో ఆడుకో" అన్నాడు.

"కాదు. ఉద్యోగం చేస్తాను" అన్నది సీత.

* * *

కాలప్రవాహంలో రోజు లేమిటి! సంవత్సరాలు దొర్లిపోతూ వుంది. సీత అమ్మనాన్న ఈ లోకంనుండి తప్పుకొన్నారు. ఇప్పుడు కిరణ్‌కు ఏడేళ్ళు వచ్చాయి. కాన్వెంటులో మూడో తరగతి చదువుతున్నాడు. వాడికి సుధ దగ్గర మారెం ఎక్కువ. అమ్మను చూస్తే భయం కూడా. సీత ఈ సంత్సరాలలో నలిగిపోయింది. తాళి కట్టాడు కాని, సుధ ఇంతవరకు సీతని తాకిందిలేదు. అవివయంగా సీతకూడా ఏమీ అడగలేదు, అనుకోలేదు. కానీ సూచనగా ఒకసారి అన్నది "బావా! నీ ఆరోగ్యం చూసుకో."

"బ్రహ్మాండంగా వుంది. నువ్వే ఏదో తప్పు చేసినదానిలా రోజురోజుకూ క్షీణించిపోతున్నావు. టానిక్‌లు తెచ్చింది త్రాగడంలేదు నువు. నాకు ద్రోహం చేసిపోవద్దు" అన్నాడు.

సీత దుఃఖం ఆపుకొంది.

బావ ఎంత నేర్పరి! ఆశ్రయం ఇచ్చాడు కాని... అనురాగం చూపలేదు. కానీ అందు కాశించలేదు తాను. తానొప్పక, ఇతరుల నొప్పించక...ఎంత చల్లగా

★ ★

Regd No.
6233




Phone :
21852

★ ★

కలర్ బనియన్లు : * డోరియా, * జెట్టీలు.

వుంటున్నాడు? లోకానికి తమకు ఒక బిడ్డ వున్నాడు అని నిరూపించాడు.

ఆ రోజు ఆఫీసునుండి వచ్చి అలసటగా కూచుంది సీత. ఈ జీవితంతో ఎదురీత ఈదడం యెంత కష్టమో తెలుస్తోంది. ఈ రోజు గోపీ అవుపడ్డాడు. గుమాస్తాగానే వుంటున్నట్లుంది. ముగ్గురు పిల్లల్ని ఒక స్త్రీని వెంట పెట్టుకొని ఇంటికోసరం తిరుగుతున్నట్లున్నది. తాను గుర్తించింది కానీ తన్ను గుర్తించలేదు గోపి. బాగా మారిపోయాడు. అందం ఇద్దరిని వంచించింది. జీవితం కూడా ఇద్దరికీ బాగా పాఠాలు నేర్పింది. తోటి గుమాస్తాగా తన్ను అడిగాడు. "మేడం! మీ ప్రక్క ఇండ్లేమన్నా ఖాళీగా వుందా" అని.

"ఇండ్లు అంటున్నారు ఎన్ని కావాలేమిటి?" అని ఓ గుమాస్తా హాస్యంగా అన్నాడు.

"సారీ! ఒక్క ఇంటికే అద్దె చెల్లించలేము. అడిగేది అలా" అన్నాడు గోపి నవ్వి. బుద్ధి పోనిచ్చుకున్నాడు కాదు అనుకొన్నది.

సాయంత్రం పిల్లలతో చూసింది. ఒక్క పిల్లా పుష్టిగా లేదు. భార్య మామూలుగా వుంది. కిరణ్‌ని పోల్చుకొని చూస్తే యెంత ఆరోగ్యంగా వున్నాడో, ఎంత ముద్దుగా వున్నాడో, తమ ఇద్దరి అందాన్ని వాడు పంచుకొని పుట్టాడనిపిస్తుంది. సీత మనసు అల్లకల్లోలమయింది. కిరణ్ ఏడేళ్ళవాడు. వాణ్ణి ఇంతవరకూ ముద్దుగా చూసింది లేదు. అసహ్యించుకొంటూనే గడిపింది. కాని ఈ గోపీని చూస్తే అసహ్యం కలగలేదు. పైన జాలి కలిగింది. ఎందుకు? "యవ్వనం యెన్ని అబద్ధాలాడిస్తుంది. ఎంతెంత చేస్తుందో, చేయిస్తుందో?" ఒకనాడు ఒకమ్మాయిని పిల్చుకొనిపోయి దౌర్జన్యంగా, పొగరుగా మాట్లాడినవాడు ఇప్పుడు ఒక గృహస్థుగా, దీనంగా అవుపడుతున్నాడు.

కిరణ్ వచ్చి తల్లిని చూచి తప్పించుకొనిపోవాలనుకొన్నాడు.

"బాబూ!" అని చేయి చాచింది సీత.


కిరణ్ ఆశ్చర్యంగా, భయంగా కూడా వచ్చాడు.

"రాబాబూ! నన్ను చూస్తే భయమా అసహ్యమా"

"భయం" అన్నాడు కిరణ్ దగ్గరికొస్తూ...

"నాన్నగారేరీ?" అని అడిగింది సీత.

"నాన్న కాదు, బాబాయి" కిరణ్ నవ్వాడు లేతగా.




సీత వులిక్కిపడ్డది. "బాబాయ్" అవును... సుధ బాబాయిగాక నాన్నా?"

కిరణ్ సుధని ఎలా పిలుస్తున్నాడో కూడా తను తెల్సుకోలేకపోయింది!

సుధ ఆఫీసునుంచి వచ్చి ఇక్కడి దృశ్యం చూచి కొంతసేపు అలా నిల్చిపోయాడు. సీత తలవంచుకొన్నది.

"కిరన్! ప్రయివేటు మాస్టారు వచ్చారు."

కిరన్ చెంగున దూకి వెళ్ళిపోగా సుధ పోబోతుంటే సీత అడిగింది. "సుధా! నిన్ను బాబాయి అని పిలవమన్నావా?"

"కిరన్‌ని..." సుధ నవ్వి అన్నాడు.

"ఊఁ... మంచిది" సీత నిట్టూర్చి అన్నది.

"సీతా నీకు కోపంగా వుందా! వాడికి తండ్రిని నేనే అని చెప్పాను కదూ? పిలవడం మాత్రం బాబాయి అని పిలిపించుకొంటున్నాను..."

"నా కెందుకు కోపం సుధా! ఈ విషయంలో నిన్నేమని అడగగలను? ఏమడగగలను?"

"సీతా! వాడికి తండ్రి అనుకుంటే నాకూ తెలియకుండా ద్వేషం వస్తుందేమో అనుకొన్నాను. అందుకే వాణ్ణి అలా పిలవమన్నాను."

"సీతా అని బిడ్డలుంటే ద్వేషం వచ్చేదేమో?" సీత అడిగింది.

సుధ కొంతసేపు మాట్లాడలేకుండా నిలుచున్నాడు.

"సీతా! నీలాగే మన ప్రక్కింటి గీత కూడా గీత దాటింది! ఆ రోజు ఆత్మహత్య చేసుకొంటుంటే కాపాడాను. నువు నన్ను ద్వేషించడం చూచి గీత నన్ను ప్రేమించడం మొదలుపెట్టింది. గీతను గీత దాటించిన వాడు నేను. అంచేత అత్తయ్య సలహాతో గీతను పెళ్ళాడవలసి వచ్చింది. కాని గీత బాబుని కని చనిపోయింది! ఆ పరిస్థితుల్లో నువ్వు వెళ్ళిపోయావు. రైలు క్రింద పడనున్న నిన్ను రక్షించి తీసుకొచ్చాను! నీవు ఆశ్రయం ఇచ్చానే కాని, నేను గీతను, బాబుని మర్చిపోలేకపోయాను. బాబుని అనాథ శరణాలయంలో వాడు ఇప్పుడు మూడో క్లాసు చదువుతున్నాడు. గీత దగ్గర ప్రమాణం చేశాను "జీవితంలో ఏ స్త్రీని చూడనని" కానీ విధి నా మాటలను వమ్ముచేసింది కాని, నిన్ను భార్యగా మాత్రం స్వీకరించలేకపోయాను నన్ను క్షమించు సీతా!"

సీత అవాక్కయి నిలబడిపోయింది. కొంత సేపటికి తెప్పరిల్లింది. "బావా నిన్ను అర్థం చేసుకోలేకపోయాను. బాబుని తీసుకొనిరా! వాణ్ని ప్రేమతో పెంచి పెద్ద చేస్తాము."

"ఆ అదృష్టం వాడికి లేదు సీతా! నిన్న 'కన్ను మూసాడు!"

"సుధా! సీత గట్టిగా అరిచింది.

"అందుకే నేను తండ్రిగా నేను అనర్హుణ్ణి. అని" సుధ వెళ్ళిపోయాడు.

సీత నిశ్చలంగా కూర్చుండిపోయింది.


WECO మోటార్లు - పంపులు

మరియు


IS No. 325

ISI మోనోబ్లాక్‌లు

- చక్కని పరుగు.
- చిరకాల మన్నిక.
- ఖర్చులో తక్కువ.

—: మా తయారింపులు :—

- 3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.
- సింగిల్ ఫేస్ మోటారులు.
- సెంట్రిఫ్యూగల్ పంపులు.
- డొమెస్టిక్ పంపులు.
- మోనోబ్లాక్ సెట్స్.



: తయారించువారు :

Phone Office: 87-206 Resi: 32510 Grams: "TERMINALS"

వేక్‌ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని

పీలమేడు [తపాల పెట్టె నెం. 1623] కోయంబత్తూరు - 641 004.

స్టాకిస్టులు :— శ్రీ వరదరాజా ఎజెన్సీస్, 4-5-168, మహాకాలి స్ట్రీట్, సికిందరాబాద్-500 003.


**Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600001.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-60 0001.**